
# 11. ముత్యాల చెమ్మ చెక్క

## పాఠం



చెమ్మ చెక్క చేరడేసి మొగ్గ
అట్లు పొయ్యంగ ఆరగించంగ
ముత్యాల చెమ్మ చెక్క ముగ్గు లెయ్యంగ
రత్నాల చెమ్మ చెక్క రంగులెయ్యంగ
పగడాల చెమ్మ చెక్క పందిరెయ్యంగ
పందిట్లో మాబావ పెళ్లి చెయ్యంగ
సుబ్బరాయుడి పెళ్లి చూసి వద్దాం రండి
మా ఇంట్లో పెళ్లి మళ్లి వద్దాం రండి.



## వినండి - మాట్లాడండి

(అ) పాఠంలోని గేయాన్ని రాగంతో పాడండి. అభినయించండి.

(ఆ) పాఠంలోని బొమ్మలో పిల్లలు ఏంచేస్తున్నారో చెప్పండి.

(ఇ) మీ స్నేహితులతో ఆటలాడేటప్పుడు పాడే పాటలు కొన్ని పాడండి.

(ఈ) మీరు ఎప్పుడయినా అట్లు తిన్నారా? మీ అమ్మ అట్లు ఎలా చేస్తుందో చెప్పండి.

(ఉ) మీకు నచ్చిన ఆట ఏది? అది ఎలా ఆడతారు?



## చదవండి

(అ) కింది పదాలు చదవండి. గేయంలో అవి ఎక్కడ ఉన్నాయో గుర్తించి '◯' చుట్టండి.

ముత్యాలు, అట్లు, ముగ్గు, రంగులెయ్యంగ.

(ఆ) కింది పదాలు చదవండి.

| | | | |
|---|---|---|---|
| అమ్మ | అమ్మాయి | కొయ్య | ఉయ్యాల |
| తొమ్మిది | కమ్మీలు | నెయ్యి | వెయ్యి |
| తమ్ముడు | తుమ్మెద | నుయ్యి | గొయ్యి |
| బొమ్మలకొలువు | నిమ్మకాయ | పొయ్యి | అయ్య |
| సమ్మెట | తుమ్ములు | బియ్యం | కయ్యం |

(ఇ) కింది పదాలలో గీత గీసిన అక్షరాల తేడా గమనిస్తూ చదవండి.

| | | | |
|---|---|---|---|
| 1. అమ్మ - అమ | | 6. కొయ్య - కొయ | |
| 2. కమలు - కమ్మలు | | 7. బియ్యం - బియం | |
| 3. తమ్ముడు-తముడు | | 8. ఉయాల - ఉయ్యాల | |

©SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

**(ఈ) కింది పేరా చదవండి. సొంత మాటల్లో చెప్పండి.**

శివ బడినుండి వచ్చాడు. ఆకలి అవుతున్నది. అన్నం పెట్టమని అమ్మను అడిగాడు. బియ్యం కడిగి పొయ్యిమీద పెట్టానని వాళ్లమ్మ చెప్పింది. ఆలోగా చెల్లితో ఆడుకోమంది. శివ చెల్లితో ఆడుకున్నాడు. కొద్దిసేపటికి అమ్మ నెయ్యి వేసిన అన్నం తెచ్చింది. పప్పు కలిపి పెట్టింది.

**(ఉ) కింది వాక్యాలు తప్పులు లేకుండా ధారాళంగా చదవండి.**

ఆదివారం అమల ఆడుకుంటూంటే.

అమ్మ రమ్మని పిలిచింది.

ఎందుకు అని అడిగింది.

నిమ్మకాయలు తేవడానికి అంది.

ఎందుకు అని అడిగింది.

పులిహోర చేయడానికి అంది.

పులిహోర తింటే ఎంత బాగుంటుందో!



© SCERT not to be republished

**(ఊ) కింది వాక్యాలలో సరైన పదం ఉంచి రాయండి.**


(నాన్నమ్మ, అమ్మమ్మ, తాతయ్య, చిన్నాన్న)

1. అమ్మకు అమ్మను ............................ అంటారు.

2. నాన్నకు అమ్మను.......................................... అంటారు.

3. నాన్నకు నాన్నను .......................................... అంటారు.

4. ..................................అంటే నాన్నకు తమ్ముడు.





## రాయండి

(అ) కింది ఒత్తు అక్షరాలకు గుణింతాలు రాయండి. అవి ఉండే పదాలు రాయండి.

| ✓ | ా | ి | ీ | ు | ూ | ె | ే | ై | ొ | ో | ౌ | ం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| మ్మ | మ్మా | | | | | | | | | | | |
| య్య | య్యా | | | | | | | | | | | |

1. ఉదా : అమ్మాయి
2. ______
3. ______
4. ______
5. ______
6. ______
7. ______
8. ______
9. ______
10. ______
11. ______
12. ______

© SCERT not to be republished

(ఆ) కింది గళ్లలోని అక్షరాలతో కొన్ని పదాలు ఏర్పడతాయి. వాటిని కింది గీతలలో రాయండి. ఎక్కువ పదాలు రాసినవారు విజేతలు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| దే | శం | న్న | ని | ల | యం |
| వ | డ | క | మా | య | కొ |
| త | తొ | ్ర | బు | అ | య్య |
| మొ | న | చొ | ర | వ్వ | గ |
| ర | కొ | మ్మ | బ | ద్ధ | ము |



1. ఉదా: క్ర
2. ______
3. ______
4. ______
5. ______
6. ______
7. ______
8. ______
9. ______
10. ______
11. ______
12. ______
13. ______
14. ______



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ

(ఇ) కింది వాక్యాలు చదవండి. జవాబులు రాయండి. ఇలాంటివే మరికొన్ని రాయండి.

1) టెంక ఉంటుంది. ఎండాకాలంలో దొరుకుతుంది. ఏమిటది?.................................

2) భౌ భౌ అంటుంది. ఇంటికి కాపలా ఉంటుంది. ఏమిటది? ...............................

3) ................................................................. ఏమిటది? ..............................

4) ................................................................. ఏమిటది? ..............................

(ఈ) మీకు తెలిసిన పక్షుల పేర్లు రాయండి. వాటి బొమ్మలు సేకరించి అతికించండి. మీకు నచ్చిన ఒక పక్షి గురించి రాయండి.



©SCERT not to be republished

....................................................................................................

....................................................................................................

....................................................................................................

....................................................................................................


....................................................................................................

....................................................................................................

....................................................................................................


....................................................................................................

# రాము తెలివి



చదువు - ఆనందించు

1



రాము తన స్నేహితులతో బంతాట ఆడుతున్నాడు. ఇంతలో బంతి ఎగురుతూ పోయి చెట్టుతొర్రలో పడింది.

2

బంతికోసం పిల్లలు చెట్టుతొర్రలో చేతులు పెట్టారు. చీమలు కుట్టాయి.



3

రాముకు తెలివైన ఆలోచన వచ్చింది.



4

బిందెలతో నీళ్లు తెచ్చి తొర్రలో పోశాడు. బంతి తేలుతూ పైకి వచ్చింది.



5

పిల్లలు రాము తెలివికి మెచ్చుకున్నారు.



© SCERT not to be republished



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే ఉచిత పంపిణీ